- యూపీలో బీజేపీకి తగ్గిన సీట్లు.. యోగికి ఎసరు
- డెన్మార్క్ ప్రధాని ఫ్రెడెరిక్సన్‌పై దుండగుడి దాడి
- గుజరాత్‌లో 5 నెలల్లో 104 అవినీతి కేసులు
- మళ్లీ ఎస్ఎంఎస్‌ల ద్వారా ఓటీపీలు: టెక్ కంపెనీలు
- సీపీపీ నేతగా మళ్లీ సోనియాగాంధీ

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

ఆదివారం SUNDAY 9.6.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+ 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 346 ‖ వెల (Price) రూ.8.00

తదియ

ఆదివారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-50. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: తదియ పగలు 3-45 వరకు. నక్షత్రం: పునర్వసు రాత్రి 8-20 వరకు. వర్జ్యం: ఉదయం 8-02 నుంచి ఉదయం 9-40 వరకు, పునర్ వర్జ్యం తెల్లవారుజామున 4-47 నుంచి మర్నాడు ఉదయం 6-28 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-10 నుంచి సాయంత్రం 6-48 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 5-03 నుంచి సాయంత్రం 5-56 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-52 నుంచి రాత్రి 7-31 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


అర్ధశతాబ్దంపాటు అత్యధిక సర్క్యులేషన్‌తో నడిచిన పత్రిక!

లెక్కలేనన్ని మాస, వారపత్రికలు, వీక్లీలు, సాహిత్య, సినీ, రైతు మ్యాగజైన్లు!

తెలుగురాష్ట్రాల్లో వేలమంది జర్నలిస్టులను తయారు చేసిన అక్షరాల ఫ్యాక్టరీ!

టీవీ రంగంలోకి ప్రవేశించి అన్ని భారతీయ భాషల్లో చానళ్లు!

ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ఫిల్మ్ స్టూడియో ఏర్పాటు!

అభిరుచికి తగ్గట్టుగా అపురూప తెలుగు సినిమాల నిర్మాణం!

చిట్‌ఫండ్స్ నుంచి హోటళ్ల దాకా వ్యాపార సామ్రాజ్య విస్తరణ!

చాలా ఏండ్లు కింగ్ మేకర్‌గా తెలుగు రాజకీయాలను శాసించిన స్థాయి!

పట్టిందల్లా బంగారం చేసుకోగలిగేంత అనన్యసామాన్యమైన పట్టుదల!

'పనిలోనే విశ్రాంతి..' అని నమ్మి కడదాకా శ్రమించిన వ్యక్తిత్వం!

ఒక వ్యక్తి తన జీవితకాలంలో ఇన్ని సాధించాడంటే నమ్మగలమా!

**ఆ అసాధ్యాల సాధకుడు, అనితర సాధ్యుడు.. రామోజీ!**

పద్మవిభూషణ్, ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు శనివారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఆయన వయసు 87 సంవత్సరాలు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. రామోజీ మృతిపై పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆయనతో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.



16.11.1936 - 08.06.2024

# రామోజీ ఇకలేరు

- అనారోగ్యంతో కన్నుమూసిన మీడియా మొఘల్
- 50 ఏండ్లుగా తెలుగు పత్రికారంగంపై చెరగని ముద్ర
- విభిన్న రంగాలు, వ్యాపారాల్లో శిఖరాగ్రానికి..
- పలువురు రాజకీయ, సినీరంగ ప్రముఖుల దిగ్భ్రాంతి
- ఫిలింసిటీలో పార్థివదేహం వద్ద పలువురి నివాళి
- నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ) : ఈనాడు సంస్థల అధినేత, పద్మవిభూషణ్ చెరుకూరి రామోజీరావు (87) అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఆయన మరణంతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు, రాజకీయ, సినీ, వివిధ రంగాల ప్రముఖులు విషాదంలో మునిగిపోయారు. సాధారణ కుటుంబంలో పుట్టి, కోట్లాది మందిని ప్రభావితం చేసిన రామోజీ, పత్రిక సంపాదకుడిగా, ఈనాడు గ్రూప్ సంస్థలు, మార్గదర్శి చిట్‌ఫండ్స్, రామోజీ ఫిలింసిటీ, డాల్ఫిన్ హోటల్స్, ఈటీవీ, భారత్ టుడే, ప్రియా పికిల్స్.. ఇలా అనేకానేక సంస్థలకు అధిపతిగా ఒక్కడే చుక్కానిలా నిలిచారు. మరికొన్ని రోజుల్లో స్వర్ణోత్సవాలకు 'ఈనాడు' రంగం సిద్ధం చేసుకుంటున్న తరుణంలో ఆయన మరణం రెండు తెలుగు రాష్ట్రాల్లో విషాదం నింపింది. 1936, నవంబర్ 16న కృష్ణాజిల్లా పెదపారుపూడిలో చెరుకూరి వెంకట సుబ్బారావు, వెంకట సుబ్బమ్మకు రామోజీరావు జన్మించారు. ఆయన అసలుపేరు రామయ్య కాగా బడిలో 'నీ పేరేమిటి' అని అడిగితే 'రామోజీరావు'అని తనకు తానే పేరు పెట్టుకున్న సృజనశీలిగా ప్రత్యేకతను ఆపాదించుకున్నారు. అక్కడ 10వ పేజీలో



ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పిస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## పత్రికారంగానికి ఎనలేని సేవ : కేసీఆర్

రామోజీ మృతి పట్ల బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం ప్రకటించారు. పలు రంగాల్లో వ్యాపారవేత్తగా, మీడియా సంస్థల వ్యవస్థాపకుడిగా, ముఖ్యంగా పత్రికారంగానికి ఆయన అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఎంబీబీఎస్ సీట్లకు ముప్పు

## ఉమ్మడి కోటా, ఈడబ్ల్యూఎస్ కోటాపై నిర్ణయం తీసుకోని రాష్ట్ర ప్రభుత్వం

## స్థానికత జీవో ఇవ్వకుండా కాలయాపన.. 280 సీట్లు కోల్పోయే ప్రమాదం



నీట్‌లో అక్రమాలను నిరసిస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద వైద్య విద్యార్థుల ధర్నా

రాష్ట్రంలో వైద్యవిద్య ప్రవేశాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం ఉన్నది. ఉమ్మడి కోటా, ఈడబ్ల్యూఎస్ కోటాపై తేల్చడంలో ఆరోగ్యశాఖ 4 నెలలుగా మీనమేషాలు లెక్కిస్తున్నది. విభజన చట్టం ప్రకారం పదేండ్లపాటు రెండు రాష్ట్రాల్లోని అన్నిరకాల ఉన్నత విద్యాసంస్థల్లో 15 శాతం కన్వీనర్ కోటా సీట్లను 'ఉమ్మడి కోటా'గా కేటాయించాల్సి ఉంటుంది. ఆ సీట్లను మెరిట్ ఆధారంగా ఏపీ, తెలంగాణ విద్యార్థులతో భర్తీ చేస్తారు. తెలంగాణ ఏర్పాటుకు ముందున్న 20 మెడికల్ కాలేజీల్లోని 2,850 సీట్లలో కన్వీనర్ కోటా కింద 1,900 సీట్లు ఉన్నాయి. వీటిలో 15 శాతం అంటే 280 సీట్లు ఉమ్మడి కోటాగా ఉన్నాయి. ఏటా ఇలాగే భర్తీ చేస్తున్నారు.

- ఇప్పటికే నీట్ ఫలితాలు విడుదల
- వారంలో ర్యాంకులు వచ్చే చాన్స్
- ఉమ్మడి కోటాకు జూన్2తో చెల్లు
- మీనమేషాలు లెక్కిస్తున్న సర్కారు

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ): కేసీఆర్ ప్రభుత్వం భారీ సంఖ్యలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల్లోనూ ఉమ్మడి కోటా అమలు చేస్తే దాదాపు 520 సీట్లు ఇవ్వాల్సి వస్తుందని, అన్‌రిజర్వ్‌డ్ కోటాను పాత 20 మెడికల్ కాలేజీలకే పరిమితం చేసింది. ఈ మేరకు గత ఏడాది వరకు 280 సీట్లకే ఉమ్మడి కోటా అమలైంది. వీటికి అదనంగా నిమ్స్ సహా ఇతర మెడికల్ కాలేజీల్లోని దాదాపు 150 పీజీ సీట్లు ఉమ్మడి కోటా కింద భర్తీ అవుతున్నాయి. అయితే, ఉమ్మడి కోటాకు జూన్ 2తో కాలం చెల్లింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి కోటాను రద్దు చేస్తూ, స్థానికతను నిర్ణయిస్తూ జీవో విడుదల చేయాల్సి ఉన్నది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. ఇప్పటికే నీట్ ఫలితాలు విడుదలయ్యాయి. మరో వారంలో హెల్త్ వర్సిటీ నోటిఫికేషన్, ర్యాంకింగ్‌లు విడుదల చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఎంబీబీఎస్ ప్రవేశాల ప్రక్రియ మొదలవుతుంది. ఆలోగా ప్రభుత్వం 8వ పేజీలో




# అక్రమాలు జరగలేదు!

- 1500 మంది మార్కులను సమీక్షిస్తాం
- అడ్మిషన్ ప్రక్రియపై ఎలాంటి ప్రభావం పడదు
- ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్
- నీట్‌ను రద్దు చేయాలని విపక్షాల డిమాండ్

న్యూఢిల్లీ, జూన్ 8: నీట్ పరీక్ష పేపర్ లీక్ కాలేదని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ మరోసారి స్పష్టం చేశారు. దేశంలోని వివిధ యూనివర్సిటీలు, కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీఎస్, ఇతర వైద్య కోర్సుల్లో ప్రవేశించడానికి నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)- యూజీ 2024 నిర్వహణలో అక్రమాలు జరిగాయని విద్యార్థుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే 67 మంది అభ్యర్థులు వంద శాతం మార్కులతో మొదటి ర్యాంక్ పొందారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సుబోధ్ కుమార్ శనివారం మీడియాతో మాట్లాడారు. ఈ పరీక్షకు సంబంధించి కేవలం ఆరు పరీక్షా కేంద్రాల్లోనే సమస్యలు తలెత్తినట్టు నిర్ధారణ అయ్యిందని చెప్పారు. విద్యార్థులకు కేటాయించిన 8వ పేజీలో

# నేడే మోదీ ప్రమాణం



- కొలువుదీరనున్న ఎన్డీయే సర్కార్
- రాత్రి 7.15 గంటలకు ముహూర్తం
- 27 - 30 మందితో మంత్రివర్గం!

న్యూఢిల్లీ, జూన్ 8: ప్రధానిగా నరేంద్రమోదీ మూడోసారి బాధ్యతలు స్వీకరించనున్నారు. రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం రాత్రి 7.15 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రమాణ స్వీకారం సందర్భంగా ఢిల్లీలో భద్రత కట్టుదిట్టం చేశారు. 8 వేల మంది అతిథులు మోదీ ప్రమాణాన్ని తిలకించనున్నారు. బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషస్, సెషెల్స్‌తో పాటు మాల్దీవ్స్ దేశాధినేతలు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. మోదీ క్యాబినెట్‌లో 27-30 మంది ఉండే అవకాశం ఉంది. మంత్రివర్గ కూర్పుపై ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలతో బీజేపీ అగ్రనేతలు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా చర్చలు జరుపుతున్నారు. ప్రతి నలుగురైదురుగు ఎంపీలకు ఒక మంత్రి పదవి చొప్పున కేటాయిస్తామని, ఇద్దరు ఎంపీలు ఉన్న పార్టీకి సహాయ మంత్రి పదవి ఇస్తామని బీజేపీ ప్రతిపాదన పెట్టినట్టు సమాచారం. ఆదివారం ఉదయానికి మంత్రివర్గంలో ఎవరెవరు ఉంటారనే అంశంపై స్పష్టత రానుంది.



## కేసీఆర్‌కు ఆహ్వానం

### ఫోన్ చేసిన ప్రహ్లాద్ జోషి

హైదరాబాద్, జూన్ 8(నమస్తే తెలంగాణ): దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం సాయంత్రం జరగనున్న నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారానికి బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు ఆహ్వానం అందింది. ప్రధానిగా మోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో కేంద్ర మాజీమంత్రి ప్రహ్లాద్ జోషి శనివారం కేసీఆర్‌కు ఫోన్ చేశారు. ఆదివారం రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. పలువురు అంతర్జాతీయ ప్రముఖులు, దేశాధినేతలు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు.

## నేడే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

- నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
- హాల్‌టికెట్‌పై పాస్‌పోర్టు సైజ్ ఫొటో ఉంచడం తప్పని సరి
- పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి: టీజీపీఎస్సీ 8



## జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు నేడు

- ర్యాంకులను విడుదల చేయనున్న ఐఐటీ మద్రాస్
- తెలంగాణ నుంచి 24వేల మంది విద్యార్థుల హాజరు 8




శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ సందర్భంగా జరిగిన విందులో సోనియా, దిగ్విజయ్, సీఎం రేవంత్‌రెడ్డి, దీపాదాస్ మున్షీ, ఎమ్మెల్యే వివేక్, ఎంపీలు బలరాం నాయక్, వంశీకృష్ణ తదితరులు

## తక్కువ సీట్లు ఎందుకు వచ్చినయ్?

- 12 ఎంపీ సీట్లు ఆశించినం.. తెలంగాణపై నమ్మకం పెట్టుకున్నం
- ఫలితాలతో నిరాశ చెందినం.. ఎంపీ రిజల్ట్స్‌పై రేవంత్‌తో సోనియా
- కాంగ్రెస్ అధినేత్రితో సీఎం భేటీ.. ప్రభుత్వ పనితీరుపై వివరణ
- రాష్ట్ర క్యాబినెట్ విస్తరణ, టీపీసీసీ కొత్త చీఫ్ పైనా చర్చ 3

## 'ఫ్లైయాష్' కుంభకోణం!

- రోజుకు రూ.50 లక్షలు స్వాహా
- ఇప్పటివరకు మంత్రి పొన్నం జేబులోకి రూ.100 కోట్లు
- కౌశిక్‌రెడ్డి సంచలన ఆరోపణలు
- హుజూరాబాద్‌లో లారీల అడ్డగింత



హుజూరాబాద్, జూన్ 8: రామగుండం ఎన్టీపీసీ నుంచి ఖమ్మం జిల్లాకు ఫ్లైయాష్ తరలింపులో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపణలు చేశారు. రోజూ రూ. 50 లక్షల దాకా ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారని తెలిపారు. ఈ కుంభకోణంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ హస్తం ఉన్నదని, ఇప్పటివరకు ఆయన జేబుల్లోకి రూ.100 కోట్లు వెళ్లి ఉంటుందని సంచలన ఆరోపణలు చేశారు. శనివారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ 3వ పేజీలో

# ప్రాజెక్టులను అడ్డుకున్న అధికారికి అందలమా?




- ఇది తెలంగాణ నీటిహక్కులకు గొడ్డలిపెట్టు
- ఆదిత్యనాథ్‌దాస్ నియామకంపై విమర్శలు
- ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న ఇంజినీర్లు
- సలహాదారుడిగా తొలగించాలని డిమాండ్
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆరోపణ

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ సాగునీటిశాఖ సలహాదారుడిగా విశ్రాంత ఐఏఎస్ ఆదిత్యనాథ్‌దాస్ నియామకంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ సాగునీటి రంగ నిపుణులు, రాష్ట్ర ఇంజినీర్లు ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నారు. ఆదిత్యనాథ్‌దాస్ నియామకం తెలంగాణ నీటిహక్కులకు గొడ్డలిపెట్టు అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఆదిత్యనాథ్‌దాస్‌ను ఏపీకి కేటాయించారు. తొలుత చంద్రబాబు హయాంలో ఐదేండ్లు, ఆ తరువాత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో చీఫ్‌సెక్రటరీగా ఆయన పనిచేశారు. పదవీ విరమణ పొందిన అనంతరం ఢిల్లీలో ఏపీ ప్రభుత్వ ప్రతినిధిగా కొనసాగారు. గత పదేండ్లు ఆయన ఏపీ ప్రభుత్వ సేవలోనే ఉన్నారు. ఈ కాలంలో తెలంగాణ నీటిహక్కులను కాలరాసేందుకు ఏపీ ప్రభుత్వం తరఫున ఆదిత్యనాథ్‌దాస్ కీలకంగా పనిచేశారంటూ ఇప్పుడు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ ఏర్పడిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలు, కాళేశ్వరం, సమ్మక్కసాగర్ వంటి పలు ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ ఏపీ ప్రభుత్వం తరఫున ఆదిత్యనాథ్‌దాస్ కేంద్రానికి అనేక లేఖలు రాశారు. కృష్ణా జలాల వాటాల విషయంలోనూ కొర్రీలు వేశారు. జగన్మోహన్‌రెడ్డి హయాంలో ఏకంగా రాయలసీమ ఎత్తిపోతల పథకం చేపట్టడంలోనూ కీలకంగా వ్యవహరించారు. ఢిల్లీలోనూ తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా ఏపీ ప్రభుత్వం తరఫున కేంద్రంతో అనేకవిధాలుగా పైరవీలు చేశారు. అలాంటి వ్యక్తిని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఏకంగా సాగునీటి పారుదలశాఖకు సలహాదారుడిగా నియమించడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. కృష్ణా ట్రిబ్యునల్ వాదనలు కొనసాగుతున్న ప్రస్తుత సమయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తెలంగాణ నీటి హక్కులకు తీరని విఘాతమని నిపుణులు, ఇంజినీర్లు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వ సలహాదారుడిగా నియమించేందుకు రాష్ట్రంలో సమర్థులు ఎవరూ లేరా? లేక కనిపించలేదా? అంటూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం 3వ పేజీలో












# అక్కడ 'భూంభూం' ఇక్కడ 'బీర్యానీ'

2

- తెలంగాణలో కొత్త బీర్ల ఎంట్రీ.. రాష్ట్రంలో ప్రముఖ బ్రాండ్ల కొరత
- చక్రం తిప్పుతున్న మాజీ ఐఏఎస్.. ప్రభుత్వానికి మరింత చేరువ